# Govt. Degree College (M), Gajwel

## Women Empowerment Cell

### Bathukamma Celebrations



International Women's Day Celebrations




GOVERNMENT DEGREE COLLEGE
GAJWEL,SIDDIPET DIST
8th March
INTERNATIONAL

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**గజ్వేల్, మార్చి 7 (ప్రభ న్యూస్) :** గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి వైద్యురాలు పద్మజ్యోతి హాజరై మాట్లాడారు. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో స్వశక్తితో వారియొక్క ఆర్థిక అవసరాలను వారే తీర్చుకోగలిగే నిరంతర జీవనాధార అవకాశాలను స్వయంగా నిర్మించుకోగలిగే ఉన్న స్థితికి చేరుకొని స్త్రీ శక్తి ఏమిటో ప్రపంచానికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేశ్‌బాబు, కస్తూరిబాయ్, భవాని, రఫియాఖాన్, పద్మ, అకాడమీ కో-ఆర్డినేటర్ గోపాల సుదర్శనం, డాక్టర్ నర్సింలు, రజనీష్, అడివి రాజు, హరికృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఫుడ్ ఫెస్టివల్‌లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు.



మాట్లాడుతున్న డాక్టర్ పద్మజ్యోతి

# గజ్వేల్

## ముప్పిరెడ్డిపల్లిలో స్వయం పాలన

**మనోహరాబాద్:** ముప్పిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయంపాలన ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పారు. సర్పంచి ప్రభావతి, ప్రధానోపాధ్యాయిని ప్రమోదిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వశక్తితో రాణించాలి

**గజ్వేల్ అర్బన్, న్యూస్‌టుడే:** మహిళలు అన్ని రంగాల్లో స్వశక్తితో రాణించాలని వైద్యురాలు పద్మజ్యోతి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మాట్లాడారు. వైద్యులు రమేశ్‌బాబు, కస్తూరిభాయి, భవాని, రఫియాఖానం, గోపాలసుదర్శనం, నర్సింహులు, అడవిరాజు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో వైద్యురాలు త్రివేణి హాజరై మాట్లాడారు. మహిళా సాధికారత, హక్కులు తదితర విషయాలపై విద్యార్థినులు అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. వైద్యులు ఎస్.విజయ రాఘవి, రవీందర్‌రెడ్డి, ప్రసన్న, విజయలక్ష్మి, శ్రీదేవి, ప్రణీత, గీత, రజిత, లలిత తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న పద్మజ్యోతి

ఆంధ్రభూమి

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు, ఫుడ్‌ఫెస్టివల్

## ★ గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సందడి




ప్రసంగిస్తున్న డాక్టర్ పద్మజ్యోతి

గజ్వేల్, మార్చి 7: గజ్వేల్‌లోని ఎడ్యుకేషన్‌హబ్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ఫుడ్ ఫెస్టివల్ సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి డాక్టర్ పద్మజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో బ్రతుకుతూ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ స్వశక్తితో ఎదగాలని కోరారు. మహిళలు ఉన్నత స్థితికి చేరుకొని స్త్రీశక్తి అంటే ఏంటో ప్రపంచానికి చాటాలని కోరారు. మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాద్యపడనుండ గా, మహిళలపై జరుగుతున్న దాడులు, అకృత్యాలు నివారించే క్రమంలో ప్రభుత్వం పటిష్ఠ చట్టాలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. డాక్టర్ రమేశ్‌బాబు మాట్లాడుతూ విద్యా, వైద్యం, క్రీడలు, అంతరిక్షం, టెక్నాలజీ, బ్యాంకింగ్, రాజకీయం తదితర రంగాలలో రాణిస్తూ సమాజంలో ప్రాముఖ్యత పెరిగేలా మహిళలు సత్తా చాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా లెక్చరర్‌లు డాక్టర్ కస్తూరీబాయి, భవాని, రఫియా కాణం, అకాడమిక్ కో-అర్డినేటర్ గోపాలసుదర్శనం, డాక్టర్ నర్సింలు, రజనీష్, డాక్టర్ అడవి రాజు, డాక్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ పద్మజ్యోతిని డిగ్రీ కళాశాల నిర్వాహకులు సన్మానించారు.


GOVERNMENT DEGREE & PG COLLEGE GAJWEL
LEGAL LITERACY AWARENESS PROGRAMME
Venue: Conference Hall
Organised by: Women Empowerment Cell


GOVERNMENT DEGREE & PG COLLEGE GAJWEL
LEGAL LITERACY AWARENESS PROGRAMME
Venue: Conference Hall
Organised by: Women Empowerment Cell